క్లుప్తంగా

డ్రైనేజీ నిర్మించాలని వినతి

చొప్పదండి: పట్టణంలోని తొమ్మిదో వార్డు పరిధి సీఎస్ఐ చర్చికి వెళ్లే మూలమలుపు వద్ద ఏడో నంబర్ రాష్ట్ర రహదారి పక్కన చేపట్టిన సెంట్రల్ లైటింగ్‌లో భాగంగా డ్రైనేజి నిర్మాణం చేపట్టక పోవడంతో వర్షం నీటితో ఇబ్బంది పడుతున్నామని, డ్రైనేజి నిర్మాణం చేపట్టాలని మాజీ ఎంపీపీ వల్లాల కృష్ణహరి ఉన్నతాధి కారులకు ఫిర్యాదు చేశారు. ఎలాంటి అనుమ తులు లేకున్నా మున్సిపల్ అధికారులు, కాం ట్రాక్టర్‌ను తప్పుదోవ పట్టించి డ్రైనేజి నిర్మాణం అడ్డుకుంటున్నారని ఆరోపించారు. వర్షం నీరు ఇళ్లలోకి రాకుండా చర్యలు తీసు కోవాలని, డ్రైనేజి నిర్మాణం వెంటనే పూర్తి చేయాలని కోరారు.


మద్యంషాపు తరలించాలి

చొప్పదండి: పట్టణంలోని ఆరో వార్డు పరిధిలోని గ్రంథాలయం సమీపంలో ఏర్పాటు చేసిన మద్యం షాపును తరలించాలని స్థానికు లు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. పదిహేనేళ్లుగా ఇళ్ల పక్కన, అలాగే గ్రంథాల యానికి దగ్గర్లో ఉన్న మద్యం దుకాణంను మరో చోటికి తరలిస్తేనే అనుమతులివ్వాలని కోరారు. సెంట్రల్ లైటింగ్ కోసం రోడ్డు విస్తర ణ జరుగుతుండటంతో పార్కింగ్ స్థలం లేక వాహనాలను ఇళ్ల ఎదుట పెట్టిన మందు బాబులతో ఇబ్బందిగా ఉందని వాపోయారు. ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ప్రస్తుతం ఉన్న చోట మద్యం దుకాణంకు అనుమతి ఇవ్వకుండా మరోచోటికి తరలించాలని విన్న వించారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం

చొప్పదండి: పట్టణంలోని తెలంగాణ చౌరస్తా లో చొప్పదండి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం 400 మందికి అన్నదానం నిర్వ హించారు. డాక్టర్ విక్రమ్ రాజ్ పవార్ సౌ జన్యంతో ఆక్రుత్ స్మారకార్థం ప్రయాణికులు, స్థానికులకు అన్నదానం చేశారు. కార్యక్రమం లో ప్రోగ్రామ్ చైర్మన్ మామిడి రాజేశ్‌పవార్, క్లబ్ అధ్యక్షుడు తొడుపునూరి సత్యనారాయణ, కార్యదర్శి సిరిపురం రాజు, రీజియన్ చైర్మన్ కొల్లూరి జితేందర్, చింతల రవి, కొల్లూరి ఆనందం, పెద్ది లక్ష్మీకాంతం, తాటికొండ శ్రీని వాస్, మహేపని మల్లేశం, వల్లాల జగన్, బొ ల్లం సాంబమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

నియామకం



హుజూరాబాద్: సీఎస్ఐ కరీంనగర్ రీజియన్ వైస్ చైర్మన్‌గా పట్టణానికి చెం దిన సొల్లు సుదర్శన్ రెం డో సారి నియామకమ య్యారు. ఉమ్మడి కరీంన గర్, వరంగల్, నల్గొండ జిల్లాలను కరీంనగర్ రీజియన్ గా పరిగణిస్తారు. ఎన్నికల్లో సొల్లు సుదర్శన్ వైస్ చైర్మన్‌గా ఎన్నికయ్యారు. చైర్మన్ గా బిషప్ వ్యవహరిస్తారు. సెక్రటరీలుగా పురు షోత్తం, ఎర్ర జాకబ్, ట్రెజరరీగా రాము ఇమ్మా న్యూయేల్ ఎన్నికయ్యారు. సొల్లు సుదర్శన్ ఎన్నిక పట్ల కుమారుడు థామస్, బాబు, పుష్ప హర్షం వ్యక్తం చేశారు.

రైతుబంధు రికవరీ చేయాలి

శంకరపట్నం: గుంట భూమి లేకున్నా రైతుబం ధు తీసుకుంటున్న వ్యక్తి నుంచి డబ్బులు రిక వరీ చేయాలని మెట్‌పల్లి, లింగాపూర్ గ్రామాల రైతులు సోమవారం ప్రజావాణిలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. లింగాపూర్ గ్రామా నికి చెందిన ఓ వ్యక్తి సర్వేనంబర్ 842లో గుం ట భూమి ఉందని 2018 నుంచి అక్రమంగా రైతుబంధు పొందుతున్నాడని సదరు వ్యక్తి నుంచి రైతుబంధు రికవరీ చేయాలని ఫిర్యాదు లో పేర్కొన్నారు.

చికిత్స పొందుతూ మృతి

జమ్మికుంట: పురుగుమందు తాగి ఆత్మహ త్యకు పాల్పడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృ తి చెందాడు. జమ్మికుంట టౌన్ సీఐ రామకృష్ణ తెలిపిన వివరాలు.. మున్సిపల్ పరిధి ధర్మారం రెండో వార్డుకు చెందిన జువ్వాజీ సుమన్ (39) కడుపు నొప్పి భరించలేక ఆదివారం పురుగు మందు సేవించాడు. కుటుంబ సభ్యులు వరం గల్ ఎంజీఎంకు తరలించగా సోమవారం చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు, భార్య ఫిర్యాదుతో కేసు నమోదు చేశామన్నారు.

నిర్లక్ష్యం వహించొద్దు

కరీంనగర్ కార్పొరేషన్: పారిశుద్ధ్య పనుల్లో నిర్ల క్ష్యం వహిస్తే సంబంధిత జవాన్లు, ఇన్‌స్పెక్టర్లపై చర్యలు తప్పవని నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్‌దేశాయ్ హెచ్చరించారు. సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో పారిశుద్ధ్య విభాగంపై నిర్వహించిన సమీక్షా సమావేశం లో మాట్లాడారు. ప్రతిరోజూ ఉదయం 5 గం టలకే జవాన్‌లు, ఇన్‌స్పెక్టర్లు క్షేత్రస్థాయిలో విధుల్లో ఉండి ఇంటింటి నుంచి చెత్తను సేకరిం చేలా చూడాలన్నారు. పండుగ తర్వాత రోడ్లపై పశువులు ఎక్కడ కనిపించినా వాటిని స్వాధీన పర్చుకొని ప్రత్యేక షెడ్డుకు తరలించాలని సూచించారు. వీధి కుక్కలకు బర్త్ కంట్రోల్ ఆపరేషన్ చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుం టున్నట్లు తెలిపారు. దీపావళి సందర్భంగా శ్మశాన వాటికలో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నా మని, వ్యవసాయ మార్కెట్ యార్డు సమీపం లోని శ్మశాన వాటికను పరిశీలించారు. కార్ఖాన గడ్డ శ్మశానవాటికతో పాటు పూజలు ఆచరించే పలు శ్మశాన వాటికల్లో కలుపు మొక్కల తొల గింపు, చదును చేస్తున్నామని తెలిపారు. ప్రత్యేక పూజలకు ఎక్కడా ఇబ్బందులు రాకుం డా తగిన చర్యలు చేపడుతున్నామన్నారు.



సుందరగిరి పాంబండ శివారులో లారీ పైనుంచి కిందపడిన బండరాయి



సుందరగిరిలో కల్వర్టు గోడను ఢీకొట్టిన గ్రానైట్ లారీ

గ్రానైట్ లారీలతో జనం బెంబేలు..

- అధిక లోడు, వేగంతో పొంచి ఉన్న ప్రమాదం
- పలుమార్లు ప్రధాన రోడ్డుపై పడిపోయిన బండరాళ్లు
- పట్టించుకోని అధికారులు

చిగురుమామిడి: మండలంలోని బొమ్మనపల్లి గ్రామ పాండవుల గుట్ట వద్ద ఏర్పాటు చేసిన గ్రానైట్ తవ్వకాలతో పర్యావరణం దెబ్బతింటోం ది. గుట్టను ఆవాసంగా చేసుకున్న వన్యప్రాణులు గ్రామాల్లోకి వస్తూ ప్రజలు, పంటలపై దాడికి పాల్పడుతున్నాయి. దీంతో ప్రజలు బెంబెలెత్తిపోతు న్నారు. గ్రామానికి రెండున్నర కిలోమీటర్ల దూరం లోని పాండవుల గుట్టను వరంగల్‌కు చెందిన ఓ గ్రానైట్ కంపెనీ యజమాని తవ్వడం ప్రారంభిం చారు. అప్పటి నుంచి రాజస్థాన్‌కు చెందిన వారు లీజుకు తీసుకొని గ్రానైట్ తీయడం ప్రారంభిం చారు. కంప్రెషర్‌తో బ్లాస్టింగ్ చేయడం వల్ల కోతు లు, ఎలుగుబంట్లు, ఇతర జీవాలు గుట్టను వదిలి బయటకు వెళ్లాయి. కోతులు గ్రామాల్లోకి చొరబడి ఇళ్లలోని ఆహార పదార్థాలను తీసుకుపోతున్నాయి. అడ్డుకుంటే ఎదురుదాడి చేస్తున్నాయి. పత్తి, వరి, మొక్కజొన్న, వేరుశనగ పంటలతో పాటు మామిడి తోటలు, కూరగాయల పంటలను ధ్వంసం చేస్తు న్నాయి. గుట్ట నుంచి రాళ్లను తరలించే భారీ వాహ నాలు వేగంగా వెళ్తుండటంతో ఇతర వాహనదారు లు బెంబేలెత్తిపోతు న్నారు. సుందరగిరి శ్రీవేంకటేశ్వరస్వా మి ఆలయం ఎదుట ఎదురుగా డీసీఎంఎస్ వాహనం వస్తుందని గ్రానైట్ లారీ డ్రైవర్ కల్వర్టును ఢీకొట్టాడు. పెను ప్రమాదం తప్పినప్పటికీ అక్కడ ఏర్పాటు చేసిన కోతిబొమ్మ గద్దెను ధ్వంసం చేసుకుంటూ వెళ్లిపోయాడు.



గ్రానైట్ లోడ్‌తో కరీంనగర్ వెళ్తున్న లారీ

దీంతో గ్రామస్తులు గ్రానైట్ లారీలతో ప్రమాదం పొంచి ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సుం దరగిరి పాంబండ, సీతారాంపూర్ క్రాసింగ్, కెనాల్ దాటాక మూడుసార్లు లారీల పైనుంచి బండరాళ్లు రోడ్డుపై పడిపోయాయి. ఆ సమయంలో వేరే వాహ నదారులు రాకపోవడం వల్ల పెనుప్రమాదం తప్పింది. లారీ డ్రైవర్‌ల నిర్లక్ష్యం వల్లనే బండరాళ్లు రోడ్డుపై పడిపోయాయని పోలీసులు నిర్ధారించారు.

కొరవడిన నియంత్రణ

పాండవుల గుట్ట నుంచి సుందరగిరి, చిగురుమామిడి, సీతారాంపూర్, చిన్నముల్కనూర్, కొత్తపల్లి నుంచి కరీంనగర్‌కు గ్రానైట్ లారీలు ప్రతిరోజు వెళ్తున్నాయి. క్రాసింగ్, జనావాసాల మధ్య నెమ్మదిగా వెళ్లాల్సిన లారీలపై నియంత్రణ కొరవ డిందనే ఆరోపణలు వెలువడు తున్నాయి. పోలీసులు, ఆర్టీఏ అధికారులు తనిఖీలు చేయడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు.

దుమ్ముధూళితో అవస్థలు

గ్రానైట్ లారీలు రోడ్డుపైకి రాగానే దాదాపు అరకి లోమీటరు మేర దుమ్ముధూళి పేరుకుపోతుంది. ఎదురుగా వచ్చే వాహనం కనబడటంలేదని వాహ నదారులు ఆరోపిస్తున్నారు. గ్రానైట్ లీజుకు తీసు కున్న యజమానులు తగిన జాగ్రత్తలు తీసు కోవాలని, లేని పక్షంలో భవిష్యత్‌లో జరిగే పరిణామాలకు బాధ్యత వహించాల్సి వస్తుందని ప్రజలు హెచ్చరిస్తున్నారు.



చిగురుమామిడి: మండలంలోని సీతారాంపూర్‌లో ఏడాదిగా హైమాస్ట్ లైట్లు వెల గడం లేదు. జీపీ కార్యాలయం ఎదుట హైమాస్ట్ లైట్ పోలు విరిగిపోయింది. జిల్లా పరిషత్ గ్రాంట్ నుంచి ఒక్కో హైమాస్ట్ లైట్ కోసం రూ.లక్ష చొప్పున మూడు ఏర్పాటు చేశారు. మరమ్మతు చేయకపోవడంతో చీకట్లో మగ్గుతున్నామని గ్రామస్తు లు ఆరోపిస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించాలని కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
- స్వర్ణలత, పంచాయతీ కార్యదర్శి సెల్: 96402 05010

కబడ్డీ పోటీల్లో సత్తా చాటిన విద్యార్థులు



బహుమతులు అందజేస్తున్న ఎస్‌జీఎఫ్ జిల్లా సెక్రటరీ వేణుగోపాల్, తదితరులు

జమ్మికుంట: మండలానికి చెందిన విద్యార్థులు జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ స్టేడియంలో సోమ వారం నిర్వహించిన ఎస్‌జీఎఫ్ జిల్లా స్థాయి అండ ర్- 14 బాలికల కబడ్డీ పోటీల్లో సత్తా చాటారు. జిల్లాలోని 16 మండలాలకు చెందిన విద్యార్థులు పాల్గొనగా విద్యార్థులు రెండో స్థానంలో నిలిచారు. విద్యార్థులకు ఎస్‌జీఎఫ్ సెక్రటరీ వేణుగోపాల్ బహుమతులు ప్రదానం చేశారు. పెద్దపల్లి జిల్లాలో నిర్వహించే జోనల్ స్థాయి కబడ్డీ పోటీలకు జమ్మి కుంట కేజీబీవీ నుంచి లావణ్య, కోరపల్లి జెడ్పీహెచ్ ఎస్ నుంచి అక్షర ఎంపికయ్యారు. ఎంఈవో హేమ లత, ఎస్‌జీఎఫ్ సెక్రటరీ శ్రీలత, పీడీ, ఉపాధ్యాయ లు వీరన్న, శ్రీలక్ష్మి, శ్రీనివాస్, రేణుక, ప్రేమలత, ఉమా, మంగ విద్యార్థులను అభినందించారు.

ట్రాక్ మిషన్‌తో వరికోత

శంకరపట్నం: వర్షాలు కురుస్తుండటంతో రైతులు ట్రాక్ మిషన్‌తో వరికోతలు ప్రారంభించారు. మం డలంలోని కన్నాపూర్, కొత్తగట్టు, తదితర గ్రామా ల్లో ముందస్తుగా వరి సాగు చేసిన రైతులు పొలాల్లో నీరు, బురదగా ఉండడంతో హార్వెస్టర్‌తో కోతలు సాధ్యం కావడం లేదన్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతికందకుండా పోతుందోమే నని ట్రాక్ మిషన్‌కు గంటకు రూ.2800 వెచ్చించి కోయిస్తున్నారు.



కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి

గన్నేరువరం: మండలంలో ధాన్యం కొనుగోలు కేం ద్రాలను ప్రభుత్వం వెంటనే ప్రారంభించాలని తెలంగాణ రైతు హక్కుల సాధన సమితి కరీంనగర్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పుల్లెల జగన్మోహన్ ప్రభు త్వాన్ని కోరారు. గన్నేరువరంలో ధాన్యం కొను గోలు కేంద్రాన్ని సోమవారం స్థానిక రైతులతో కలిసి పరిశీలించారు. రైతులు ధాన్యం తీసుకువచ్చి పదిరోజులు గడిచాయని, మబ్బులు కమ్మేస్తుండ టంతో రైతులు దిగులు చెందుతున్నారని, రాత్రిళ్లు కాపలా ఉండాల్సి వస్తోందని, ప్రభుత్వం వెంటనే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతులు కాంతాల కొండల్ రెడ్డి, కాంతాల రాంభూపాల్‌రెడ్డి, కూన నర్సయ్య, మిద్దె లచ్చిరెడ్డి, చింతల మునీందర్‌రెడ్డి, కాంతాల సుమన్‌రెడ్డి, మందాల రాజ్‌కుమార్, పబ్బతి నీరజ, వెదిర బొందవ్వ, మందాల ఉమ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జగన్మోహన్

ఆరు గ్యారంటీల అమల్లో విఫలం

గన్నేరువరం: ఆరు గ్యారంటీ అమల్లో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని బీఆర్‌ఎస్ నాయకులు అన్నారు. మండలకేంద్రంలో సోమవారం బాకీ కార్డు పంపిణీ కార్యక్రమాన్ని పార్టీ మండల అధ్య క్షుడు గంప వెంకన్న ఆధ్వర్యంలో చేపట్టారు. ఇం టింటికి వెళ్లి బాకీ కార్డులను అందజేస్తూ ఆరు గ్యారంటీల మోసాన్ని వివరించారు. కాంగ్రెస్ ప్రభు త్వం ఓటు బ్యాంకు రాజకీయాలే చేస్తుందని, ప్రజా సంక్షేమాన్ని పట్టించుకోవడం లేదని విమర్శించారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉన్న ఆరు గ్యారంటీలు అమ లు చేసిన తర్వాతే ఓట్లు అడగాలని డిమాండ్ చేశారు. మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత బీఆర్‌ఎస్ ప్రభుత్వానిదేనని పేర్కొ న్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ మాడుగుల రవీందర్‌రెడ్డి, మహిళ విభాగం మండల అధ్యక్షు రాలు నవీన, లక్ష్మణ్, సుధాకర్, మహేందర్‌రెడ్డి, శ్రీనివాస్, రవి, డైరెక్టర్ రవి, ప్రభాకర్, భూమయ్య, సురేశ్, ప్రశాంత్, మధు, తదితరులు పాల్గొన్నారు.



బాకీ కార్డులు అందజేస్తున్న నాయకులు

ఆర్థికసాయం

హుజూరాబాద్: పట్టణంలోని 19వ వార్డుకు చెందిన అమీరున్ మనవరాలు వివాహానికి కాంగ్రెస్ పార్టీ హుజూరాబాద్ నియోజకవర్గ ఇంచార్జి వొడితెల ప్రణవ్ ఆర్థికసాయం చేయగా సోమవారం పట్టణ అధ్యక్షుడు తిరుపతి, నాయకులు కుటుంబ సభ్యు లకు నగదు అందజేశారు. కార్యక్రమంలో నాయ కుడు సొల్లు బాబు, వార్డు అధ్యక్షురాలు సొల్లు సునీత, గొస్కుల రాజ్‌కుమార్, గాలిబ్ నరేశ్, అమీరున్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

శంకరపట్నం: మండలంలోని కల్వల గ్రామానికి చెందిన చిన్నారి శ్రద్ధ వైద్యానికి వీణవంకకు చెందిన పాడి ఉదయానంద్‌రెడ్డి రూ.20 వేల ఆర్థిక సాయం చేశారని స్థానికులు తెలిపారు. చిన్నారి తండ్రి సం దీప్‌కు నగదు అందజేశారని పేర్కొన్నారు.



నగదు అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

తప్పుడు పోస్టులు పెడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలి

హుజూరాబాద్: మాజీ మంత్రి, మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, ఆయన కుటుంబ సభ్యుల ప్రతిష్ఠను దిగజార్చేలా సోషల్ మీడియాలో పోస్టు లు పెట్టిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం బీజేపీ నాయకులు పోలీసు లకు ఫిర్యాదు చేశారు. సోషల్ మీడియాలో తప్పుడు పోస్టులు పెడుతున్నారని కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఫిర్యాదు చేసిన వారిలో ఓబీసీ మోర్చా బీజేపీ మండలాధ్యక్షుడుసాయి బాబా, నాయకులు పోతుల సంజీవ్,నల్ల సు మన్, అంకటి వాసు, తిరుపతి, సందీప్,మురాద్,శివ, రాజ్ కుమార్, ప్రవీణ్,రాకేష్ తదితరులు ఉన్నారు.

ఇల్లందకుంట: అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తులపై ఇల్లందకుంట పోలీస్‌స్టేషన్‌లో బీజేపీ నాయకులు ఫిర్యాదు చేశారు. కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ సీఐ లక్ష్మీనారాయణ, ఎస్సై క్రాంతికుమా ర్‌ను కోరారు. కార్యక్రమంలో కొత్త శ్రీనివాస్,అనిల్ యాదవ్, కుమార్,రాజు,దుర్గయ్య పాల్గొన్నారు.

వీణవంక: ఈటల ప్రతిష్ఠను దిగాజార్చే విధంగా ఆయన కుటుంబ సభ్యులను దూషిస్తూ పోస్టులు పెట్టారని, అనుచిత వాఖ్యలు చేసిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని బీజేపీ నాయకులు వీణవంక పోలీసులకు ఫిర్యాదు చేశారు. కార్యక్ర మంలో వెంకటేశ్, సమ్మిరెడ్డి, దొమ్మాటి రాజమల్లు, సారయ్య, వెంకటేశ్, రాజు, వెంకన్న ఉన్నారు.

రేపటి నుంచి పశువైద్య శిబిరాలు

హుజూరాబాద్: మండల వ్యాప్తంగా ఈ నెల 15 నుంచి ఉచితంగా గాలికుంటు నివారణ టీకాల పం పిణీ కార్యక్రమం ప్రారంభిస్తున్నామని మండల పశువైద్యాధికారి డాక్టర్ పి. రవీందర్‌రెడ్డి సోమ వారం ప్రకటనలో తెలిపారు. పాడి రైతులు తప్ప నిసరిగా టీకాలు వేయించాలని కోరారు.

సైదాపూర్: పశువైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో రేపటి నుంచి మండలంలోని గ్రామాల వారిగా పశు వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు మండల పశువై ద్యాధికారి విజేందర్‌రావు సోమవారం ప్రకటనలో తెలిపారు. 15న వెన్కెపల్లి, 16న సైదాపూర్, 17న జాగీర్‌పల్లి, 18న దుద్దెనపల్లి, 20న ఘనపూర్, 22న రాయికల్, 23న రాయికల్ తండా, 24న వెంకటేశ్వ ర్లపల్లి, 25న ఆకునూర్, 27న పెరుకపల్లి, గొల్లగూ డెం, 28న సర్వాయిపేట, 29న ఎలబోతారం, 30న రాములపల్లి, 31న ఎల్లంపల్లి, నవంబర్ 1న గుజ్జులపల్లి, 3న గొడిశాల, 4న నల్లరామయ్యపల్లి, 5న బొమ్మకల్, 6న అమ్మనగుర్తి, గుండ్లపల్లి, 7న వెన్నంపల్లి, 8న ఎగ్లాస్‌పూర్, 10న ఆరెపల్లి, 11న లస్మన్నపల్లి, 12న సోమారం, గరెపల్లి, 13న రాం చంద్రాపూర్, కురుమపల్లి, గ్రామాల్లో పాడి పశువు లకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయ నున్నట్లు తెలిపారు. పాడి రైతులు ఈకార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

చొప్పదండి: మండలంలోని గ్రామాలల్లో బుధ వారం నుంచి పశువులకు గాలికుంటు వ్యాధి నివా రణ టీకాలను వేస్తున్నామని రైతులు సద్వి నియోగం చేసుకోవాలని మండల పశు వైద్యాధికారి శశికాంత్ రెడ్డి కోరారు. అక్టోబర్ 15 నుంచి నవం బర్ 14 వరకు రోజుకో గ్రామంలో టీకాల కార్య క్రమం నిర్వహిస్తామని తెలిపారు.

ముళ్ల పొదలు, పిచ్చిమొక్కల తొలగింపు

రామడుగు: మండలం లోని వెలిచాల గ్రామ పరిధి కిష్టారావుపల్లి నుం చి కాకతీయ కాలువ వరకు వెళ్లే రోడ్డు ముళ్లపొ దలతో నిండిపోవడంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందికర పరిస్థితి ఏర్పడింది. స్థానిక రైతు వేణుగోపాల్‌రెడ్డి సోమ వారం జేసీబీతో రోడ్డుకు ఇరువైపులా ముళపొదలు, పిచ్చిమొక్కలను సొంత డబ్బులు వెచ్చించి తొలగించారు. దీంతో పులువురు రైతులు, ప్రజలు సం తోషం వ్యక్తం చేస్తూ వేణుగోపాల్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.



ఎన్నాళ్లకెన్నాళ్లకు..

వీణవంక: మండలంలోని కనపర్తి -వీణవంక గ్రామాల మధ్య ఉన్న ప్రధాన రోడ్డు మూడేళ్ల క్రితం కురిసిన వర్షాలకు తెగిపోయింది. సుమారు వంద మీటర్ల వరకు రోడ్డు ధ్వంసంకావడంతో పాటు భారీ గుంత ఏర్పడింది. దీంతో కనపర్తి, బేతిగల్ గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదు ర్కొన్నారు. మండల కేంద్రానికి వెళ్లాలంటే వల్భా పూర్ మీదుగా వెళ్లాల్సిన దుస్థితి ఏర్పడింది. దూర భారం అవుతుండటంతో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. రోడ్డు దుస్థితిని కాంగ్రెస్ పార్టీ హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి వొడితెల ప్రణవ్‌కు తెలియజేశారు. రూ.1.50 లక్షలు విలువ చేసే పైపులతో తాత్కాలిక మరమ్మతు చేయిం చారు. దీంతో గ్రామస్తులకు ఇబ్బందులు తొలిగాయి. బేతిగల్ ఊర చెరువు మత్తడిపోస్తే దిగువన ఉన్న వీణవంక చెరువులోకి వరదనీరు చేరుతుంది. భారీ వరద వస్తే తాత్కాలికంగా పోసిన మట్టిరోడ్డు కొట్టుకుపోయే ప్రమాదం ఉం ది. ఈ విషయంపై ప్రణవ్ ఇప్పటికే అధికారులతో ఎస్టిమేషన్ వేయించారు. సుమారు రూ.3కోట్ల నిధులు అవసరం కాగా ఆ దిశగా చర్యలు చేపడు తున్నారు. కనపర్తి-బేతిగల్ గ్రామాల మధ్య రోడ్డు అధ్వానంగా ఉంది. వర్షాలకు భారీ గుంత లు ఏర్పడటంతో గ్రామస్తులకు ఇబ్బందులు తప్పడంలేదు. రెండు గ్రామాలపై ప్రణవ్ ప్రత్యేక దృష్టి సారించారని,. త్వరలో నిధులు విడుదల చేయించేందుకు ప్రభుత్వంతో చర్చించనున్నారని కాంగ్రెస్ నాయకులు తెలిపారు.



తాత్కాలికంగా వేసిన మట్టి రోడ్డు



నాగిశెట్టి డానియల్ దంపతులను సన్మానిస్తున్న పాస్టర్లు

ఘనంగా పాస్టర్ల దినోత్సవం

హుజూరాబాద్: పట్టణంలోని ఆగాపే ప్రార్థన మం దిరంలో సోమవారం ప్రపంచ పాస్టర్ల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నియో జకవర్గంలోని ఆయా చర్చి పాస్టర్లు పాల్గొన్నారు. అనంతరం నియోజకవర్గ ప్రెసిడెంట్ పాస్టర్ నాగిశెట్టి డానియల్, డోర్కా రాణి దంపతులను సన్మానించారు. కార్యక్రమంలో సెక్రటరి ఎలీషా, డేవిడ్ రాజ్, పీఆర్ నెల్సన్, ప్రేమ్‌కుమార్, అశోక్ , జోసెఫ్, సారంగపాణి, కిరణ్, అజయ్, సంపోస్, దానియేలు, ఆంద్రయ తదితరులున్నారు.

ప్రజాస్వామ్యాన్ని రక్షించుకుందాం

ఇల్లందకుంట: ఓటు చోరీని అడ్డుకొని ప్రజాస్వా మ్యాన్ని రక్షించుకుందామని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్దికుమార్ అన్నారు. సోమవారం ఏఐసీసీ ఆదేశాల మేరకు మండల కేంద్రంలో ఓటు చోరీ ఆపు, ప్రజాస్వామ్యాన్ని రక్షించు అనే నినాదం తో కాంగ్రెస్ కార్యకర్తలు సంతకాల సేకరణ, ప్రదర్శ నతో ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు. ఓటుచోరీకి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ పో రాడుతుందని, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అప్ర జాస్వామిక విధానాలతో ప్రజలను తప్పుదోవ పట్టి స్తుందని, దేశాన్ని కాపాడుకోవడం మనందరి బా ధ్యతని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు కనుమల్ల సంపత్, వంగ రామకృష్ణ, వీరారెడ్డి, రమేశ్, జక్కు కుమార్, దంసాని తిరుపతి, పైడిపల్లి దేవేందర్, జంగం కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.



సంతకాలు సేకరిస్తున్న కాంగ్రెస్ నాయకులు

సైన్స్ డ్రామా ఫెస్టివల్‌లో ప్రతిభ

సప్తగిరికాలనీ(కరీంనగర్): జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహిం చిన జిల్లాస్థాయి సైన్స్ డ్రామా ఫెస్టివల్ లో నగరంలోని పద్మనగర్‌లో గల మానేరు సీబీఎస్‌ఈ పాఠశాల విద్యార్థు లు ప్రతిభ కనబర్చి తృతీయస్థానం కై వసం చేసుకున్నారు. స్మార్ట్ అగ్రికల్చర్ పేరిట విద్యార్థులు ఉగ్ర, క్రితిక, మధు స్వరణి, చైత్ర, ఇషాన్, రెహాన్, అమీన్, సర్వర్, ధృవ్, క్రిష్ వర్షిత్ ప్రదర్శించిన నాటిక ఆహుతులను ఆకట్టుకుంది. సోమవారం పాఠ శాలలో జరిగిన కార్యక్రమంలో ప్రతిభకనబర్చిన విద్యార్థులను మానేరు విద్యాసంస్థల చైర్మన్ అనంతరెడ్డితో పాటు డైరెక్టర్ కడారి సునీతారెడ్డి, ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపల్, కో ఆర్డినేటర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు అభినందించారు. విద్యలోనే కాకుండా అన్ని రంగాల్లో రాణించాలన్నారు.



విద్యార్థులను అభినందిస్తున్న అనంతరెడ్డి